www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




పాఠకులకు, ప్రకటనకర్తలకు,
ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు, పాత్రికేయ మిత్రులకు

## సంక్రాంతి శుభాకాంక్షలు

నేడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా గురువారం పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం..

- ఎడిటర్


యాదాద్రి భువనగిరి | గురువారం 15, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 234 | పేజీలు: 08 | వెల: 5/-


## 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన



### సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు

ఖమ్మం,జనవరి14(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో

మిగతా 2లో..

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

- భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక



న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య): ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని

మిగతా 2లో..

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

### స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జనవరి14(వార్త వేదిక సూర్య): పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ



మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ



వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.



## రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

హైదరాబాద్,జనవరి14(వార్త వేదిక సూర్య): తెలుగు ప్రజలందరికీ రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలన్నీ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాలనేది తమ సంకల్పమని ముఖ్యమంత్రి అన్నారు.


వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, ఉత్పత్తులు, సేవల రంగంలో తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగతి సాధిస్తుందనే నమ్మకం తనకుందని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## రిజిస్ట్రేషన్ రుసుము..తీగ లాగితే.. కదులుతున్న డొంక...!

- తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్ల పత్రపై అనుమానాలు
- కూపీ లాగుతున్న అధికారులు

హైదరాబాద్,జనవరి14(వార్త వేదిక సూర్య): ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఎన్నిలావా దేవీల్లో ఇలాంటి పొరపాట్లు జరిగి ఉంటాయనే దానిపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రూ.వందల కోట్ల విలువైన భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో మాత్రం రుసుం మొత్తంలో నామమాత్రంగా 1శాతం చెల్లించినా

మిగతా 2లో..



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ


- 29మంది మావోల లొంగుబాటు

రాయపూర్,జనవరి14(వార్త వేదిక సూర్య): మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుద్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా

మిగతా 2లో..

## మహిళా ఐఏఎస్‌పై అసత్య కథనాలు

- అందుకే చట్టప్రకారం రిపోర్టర్లు అరెస్ట్
- విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా..?
- రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక చేసుకుని పరారీ
- అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం
- వ్యక్తిగత దాడులు...చరిత్ర హననం.... అసభ్య వ్యాఖ్యలు
- మహిళల అవమానాన్ని సహించేది లేదు
- మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



హైదరాబాద్,జనవరి14(వార్త వేదిక సూర్య): తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచిన కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ నడువనుంది. ఇదిలా ఉండగా.. మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరమని అన్నారు. ఇకపై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహిళలపై విమర్శ కాదు.. దుష్ప్రచారం నేరం. ప్రజా జీవితంలో విమర్శలు సహజమే. కానీ మహిళలపై వ్యక్తిగత దాడులు, చరిత్ర హననం, అసభ్య వ్యాఖ్యలు విమర్శలు కావు.. అవి క్రూరత్వం. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితం. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్త కథనాల పేరుతో మహిళలపై

దూషణలు అసహ్యకరం. నేడు ప్రతి పనిలో మహిళలు ముందువరుసలో నాయకత్వం వహిస్తున్నారు. పాలన, పోలీసు శాఖ,

మిగతా 2లో..

## వ్యక్తిత్వ హననం జరిగితే సహించం

- వ్యక్తులు, కుటుంబాలపై తప్పడు వార్తలు సరికాదు
- మహిళా ఐఎఎస్ కేసుపై డిజిపి శివధర్ రెడ్డి స్పందన



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి హెచ్చరించారు. మహిళా ఐఏఎస్ అధికారి గౌరవానికి భంగం కలిగించేలా

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

- రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన
- అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జనవరి14(వార్త వేదిక సూర్య): సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు.



తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు.

అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.



## 72 ఏళ్లకోమారు మారుతున్న సంక్రాంతి తేదీ

- 14 నుంచి 15కు మారడం వెనక భూ భ్రమణమే కారణం

హైదరాబాద్,జనవరి14(వార్త వేదిక సూర్య): తెలుగు రాష్ట్రాలకు పెద్ద పండగ అంటే సంక్రాంతి. దేశవ్యాప్తంగా కూడా మకర సంక్రాంతిని జరుపుకుంటారు. దేశంలోని పలు ప్రాంతాలలో పొంగల్, లోహ్రీ, మాఘ బిహు, కిచ్డి వంటి వివిధ పేర్లతో పండుగ చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భంలో ఈ పండుగను చేసుకుంటారు. మకర సంక్రాంతి సౌర చక్రం ఆధారంగా ఉంటుంది. అందువల్ల, ఇది దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదీన వస్తుంది. అయితే ఇటీవలి కాలంలో సంక్రాంతి పండుగ

మిగతా 2లో..

## సిట్‌పై రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా?

- తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,జనవరి14(వార్తవేదిక సూర్య): ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికం. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉంది.

ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరం. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.


ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారా?

అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలి. నిష్పక్షపాతంగా సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేస్తున్నాను.

## అమెరికాలో చేరేది లేదు

- గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్

కోపెన్‌హాగెన్,జనవరి14(వార్త వేదిక సూర్య): అమెరికాలో స్వాధీనంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులపై గ్రీన్‌ల్యాండ్ స్పందించింది. తాము అమెరికాలో చేరబోమని, డెన్మార్క్ యూనియన్‌లోనే ఉంటామని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, తమ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు అమెరికా బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. అమెరికానా, డెన్మార్కా ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే ఎంపిక చేసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్‌లో భాగమని జెన్స్ ఫ్రెడరిక్ పేర్కొన్నారు. కోపెన్‌హాగన్‌లో మంగళవారం



నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డానిష్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్‌సన్ కూడా ఈ సమావేశంలో పాల్గన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్క్

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గినట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

## 72 ఏళ్లకోమారు మారుతున్న సంక్రాంతి తేదీ

(మొదటి పేజీ తరువాయి)

తేదీ మారింది. చాలా సంవత్సరాల పాటు జనవరి 14వ తేదీనే సంక్రాంతిని జరుపుకునే వాళ్లం. అయితే 2008 నుంచి మాత్రం జనవరి 15వ తేదీన సంక్రాంతిని సెలబ్రేట్ చేసుకుంటున్నాం. దీని వెనుక ఓ ఆసక్తికర కారణం ఉందట. భూమి సూర్యుని చుట్టూ తిరిగే కక్ష్యలో వచ్చిన చిన్న మార్పు వల్లే సంక్రాంతి పండుగ జనవరి 14 నుంచి 15కు మారిందట. భూమి తన కక్ష్యలో తిరుగుతూ స్వల్పంగా దిశ మార్చుకోవడం వల్ల, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయం కొద్దిగా మారుతుంది ప్రతి సంవత్సరం ఈ మార్పు సుమారు 20 నిమిషాలు ఉంటుంది. ఈ 20 నిమిషాల తేడా వల్ల, సుమారు 72 సంవత్సరాలకు ఒకసారి సంక్రాంతి తేదీ ఒక రోజు తర్వాతకు జరుగుతుంది అందుకే 1935 నుంచి 2007 వరకు జనవరి 14న ఉన్న సంక్రాంతి, 2008 నుంచి జనవరి 15కి మారింది. ఇలా 2080 సంవత్సరం వరకు జనవరి 15వ తేదీనే సంక్రాంతి వస్తుందట. 2081వ సంవత్సరం నుంచి మాత్రం సంక్రాంతి జనవరి 16కు మారుతుందట.

## అమెరికాలో చేరేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

రూబియోలతో డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రులు బుధవారం జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గ్రీన్‌ల్యాండ్‌పై బెదిరింపులను తగ్గించడం, దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ఈ చర్చల లక్ష్యమని పేర్కొన్నారు. ట్రంప్ బెదిరింపులు ,ఆర్థిక ఒత్తిడి లేదా సైన్యాన్ని ప్రయోగించడం ద్వారా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యత్నిస్తున్న సంగతి తెలిసిందే. జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ వ్యాఖ్యలపై ట్రంప్ మరింత బెదిరింపులకు దిగారు. తరువాత వారికి పెద్ద సమస్యను సృష్టించగలదని హెచ్చరించారు. అది వాళ్ల సమస్యఅని అన్నారు. వారి సమస్యతో తాను విభేదిస్తున్నానని అన్నారు.

## 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

(మొదటి పేజీ తరువాయి)

టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు. ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

## మహిళా ఐపీఎస్‌పై అసత్య కథనాలు

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్ర రంగం, మీడియా సహా ప్రజాజీవితంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇల్లు-ఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తున్నారు మహిళలు. కనిపించని బాధ్యతలతో కుటుంబాన్ని నడుపుతూ.. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళలపై దాడులు ప్రగతిపై దాడులే. భారతీయ సంప్రదాయం చెబుతున్న సందేశం ప్రకారం 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' .. మహిళలకు గౌరవం ఉన్న చోటే సుభిక్షం ఉంటుంది. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం. వ్యక్తిగతంగా దెబ్బతీయడం, ప్రతిష్ఠను నాశనం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం. స్పష్టమైన సందేశం ఒక్కటే.. మహిళలపై అవమానం, వివక్ష, చరిత్ర హననం ఇక సహించబోము. ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్.. ఆ భవిష్యత్తు గౌరవంతోనే నిర్మితమవుతుంది.. అవమానంతో కాదు' అంటూ సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# కోనసీమ గుండెల్లో కేరళ సవ్వడి



- ఆత్రేయపురం సాక్షిగా సాగిన జలవిన్యాసం!

### ప్రకృతి ఒడిలో పులకించిన పల్లె..

గోదావరి గట్టు, పచ్చని కొబ్బరి తోటలు, మర్యాదలు చేసే మనుషులు.. ఇది మన కోనసీమ! సంక్రాంతి అంటేనే సంప్రదాయం, సంక్రాంతి అంటేనే సందడి. కానీ ఈసారి ఆత్రేయపురం సరికొత్త చరిత్రకు వేదికైంది. ఎప్పుడూ కేరళ బ్యాక్ వాటర్స్‌లో మనం టీవీలో చూసే ఆ 'డ్రాగన్ బోట్ రేస్', మన కోనసీమ కాల్వల్లో కళ్ళ ముందు కదులుతుంటే.. ఆ అనుభూతి వర్ణనాతీతం!

### అలల మీద ఆరాటం.. గెలుపు కోసం పోరాటం!

చుట్టూ వేల సంఖ్యలో జనం.. గుండెల్లో రైళ్లు పరిగెత్తించే కేరింతలు. ఒక్కొక్క పడవలో ఏకతాటిపై పడే తెడ్లు.. ఆ నీటి అలలను చీల్చుకుంటూ దూసుకెళ్తున్న దృశ్యం చూస్తుంటే, అది కేవలం ఆట మాత్రమే కాదు, తెలుగువారి సత్తాకు సాక్ష్యం అనిపించింది.



### కదిలే డ్రాగన్.. కదిలించే ఉత్సాహం!

ఆ పడవలు నీటిపై పరుగులు పెడుతుంటే.. ఒడ్డున నిల్చున్న ప్రతి ఒక్కరి గుండె వేగంగా కొట్టుకుంది. గెలుపు ఎవరిదైనా, ఆ పోరాటంలో ఉన్న పట్టుదల, ఆ సమన్వయం చూస్తుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. కోనసీమ అందాలకు ఈ 'బోట్ రేస్' ఒక ఆభరణంలా నిలిచిపోయింది.



వందల ఏళ్ల సంక్రాంతి సంబరాల్లో ఈ 'డ్రాగన్ పడవ పోటీలు' సరికొత్త రంగులను నింపాయి.

కేరళ సంస్కృతి మన కోనసీమ మర్యాదతో కలిస్తే ఎలా ఉంటుందో ఆత్రేయపురం నిరూపించింది. ఇది కేవలం పోటీ కాదు.. మన ఊరి గొప్పతనం, మన పండుగ వైభవం!

## వ్యక్తిత్వ హననం జరిగితే సహించం

(మొదటి పేజీ తరువాయి)

ఓ టీవీ ఛానల్, యూట్యూబ్ ఛానళ్లలో కథనాలు ప్రసారమైన నేపథ్యంలో డీజీపీ స్పందించారు. 'సోషల్ మీడియా అత్యుత్సాహంపై గతంలోనే హెచ్చరించాం. సోషల్ మీడియా పేరుతో వ్యక్తిత్వ హననం చేస్తే చర్యలు తప్పవు. వ్యక్తులు, కుటుంబాల గురించి తప్పుడు వార్తలు వేయవద్దు. వ్యక్తిగత అంశాలపై ఫేక్ న్యూస్ ప్రచారం చేయకూడదని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వ్యక్తిత్వ హననంపై డీజీపీ శివధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గతంలోనే తమ విధానాన్ని వెల్లడించినట్లు గుర్తు చేశారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అక్టోబర్ ఒకటో తేదీన జరిగిన విలేకరుల సమావేశంలో.. సోషల్ మీడియా వినియోగంపై మార్గనిర్దేశర చేస్తూ, చట్ట పరిమితులను దాటి వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశానని పేర్కొన్నారు. సోషల్ మీడియా పేరుతో ఎవరైనా వ్యక్తిత్వ హననం చేయడం, ఇతరుల శీలానికి భంగం కలిగించడం, క్యారెక్టర్ అసాసినేషన్‌కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తమ విధానంగా తెలియజేశానన్నారు.

అలాగే ఇతర వ్యక్తుల గురించి, వారి కుటుంబ సభ్యుల గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేయడం, అసత్య ఆరోపణలు చేయడం, ఫేక్ న్యూస్‌ను సర్కులేట్ చేసి వ్యక్తిగత జీవితాల్లో జోక్యం చేసుకోవడం అనుమతించబోమని మరోమారు స్పష్టం చేశారు. చట్టానికి లోబడి, నిర్మాణాత్మక విమర్శలు, అభిప్రాయాలు వ్యక్తం చేసు కోవడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని డిజిపి అన్నారు .అయితే ఆ పరిమితులను దాటి, సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అబద్దాలు ప్రచారం చేస్తే మాత్రం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కామారెడ్డి జిల్లాలో దారుణం

### 600 కుక్కలను హతమార్చి పాతిపెట్టిన సర్పంచ్‌లు

### జంతు ప్రేమికుల ఫిర్యాదుతో వెలికితీసి పోస్ట్‌మార్టమ్

కామారెడ్డి,జనవరి14(అక్షరగళం):
మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు.. సుమారు 600 కుక్కలను చంపి పూడ్చేశారు. ఈ ఘటన సంచలనం రేపుతోంది. పాల్వంచ, ఫరీద్‌పేట, బండరామేశ్వర్ పల్లి, భవాని పేట్, వాడి గ్రామ పంచాయతీ పరిధిల్లో ఉండే వీధి కుక్కలకు విష ఇంజక్షన్లు, గుళికలు పెట్టి హతమార్చినట్టుగా జంతు ప్రేమికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో.. పాతిపెట్టిన శునకాల మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికితీసి.. వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. కుక్కల మృతిపై స్టే అనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా మేనేజర్ మాట్లాడుతూ.. తమకు తెలిసిన సమాచారం మేరకు ఆయా గ్రామాలలో పర్యటించి సుమారు 5 ఊర్లలో 600 కుక్కలను విష ఇంజక్షన్లు, గుళికలతో చంపివేసి గ్రామ శివారులో పాతిపెట్టినట్లుగా ఆనవాళ్లు లభించినట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కుక్కలను గ్రామాల నుంచి తరిమేస్తామంటూ కొందరు సర్పంచ్‌లు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకునేందుకు ఇలా మూగజీవులను చంపడం ఎంతవరకు సమంజసమని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా ఇంజక్షన్ ఇవ్వాలని సూచించారు. జంతువుల పట్ల ప్రేమగా ఉండాలి తప్ప.. వాటిని హతమార్చడం ఎంతవరకు సమంజసమని అనిమల్ లవర్స్ ప్రశ్నించారు. అనంతరం.. ఈ విషయమై స్థానిక మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సర్పంచ్‌లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులైన సెక్రెటరీలు కలిసే శునకాలను చంపివేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ స్పందిస్తూ.. సదరు ఐదు గ్రామాల సర్పంచులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సిట్ విచారణ లేకుండానే ఎలా అరెస్ట్ చేస్తారు?

**- ఎన్ టీవీలో ఎవరి మీద అయితే కథనం వచ్చిందో వారిని కూడా సజ్జనార్ నేతృత్వంలోని సిట్ అధికారులు విచారిస్తారా?**

**- సీనియర్ జర్నలిస్ట్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

హైదరాబాద్: సీనియర్ జర్నలిస్ట్ అయిన దొంతు రమేష్, చారి, సుధీర్ లను పోలీస్ అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ అరెస్టు మీడియా స్వేచ్ఛను హరించడమే. వీడియో స్వేచ్ఛగా రాయడానికి వీల్లేదనే సంకేతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ అరెస్టు ద్వారా చెప్పిన్నట్టు స్పష్టంగా అర్థం అవుతున్నది.

ఒక పత్రికలో లేదా మీడియాలో ఒక అంశంపై కథనం వచ్చినప్పుడు వాటిలోని నిజానిజాలపై అధికారులు విచారణ జరిపించాల్సింది. కానీ ఒక అంశాన్ని బయటికి తీసుకొచ్చిన జర్నలిస్టులపై కేసులు పెట్టి వేధించడం కరెక్ట్ కాదు . జర్నలిస్టులు వారి దృష్టికి వచ్చిన అంశాలను ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేస్తారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన మంత్రుల మీద, అధికారుల మీద ఆరోపణలు వచ్చినప్పుడు.. ఆరోపణల నిజాలను నిగ్గు తేల్చాల్సిన ప్రభుత్వం, జర్నలిస్టుల మీద పడి కేసులు పెట్టడం కరెక్టు కాదు.

అంటే ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు ఏం చేసినా నడుస్తుంది అనే సంకేతాన్ని ఈ అరెస్టు ద్వారా ప్రభుత్వం ప్రజలకు మీడియాకు ఇవ్వదలుచుకున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుంది. మీ మంత్రి మీద ప్రజలు ఏమనుకుంటున్నారో అదే విషయాన్ని ఎన్ టీవీలో ప్రసారం చేసివుండవచ్చు. అనేక రకాల సోర్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఉంటుంది వాటి ఆధారంగానే కథనాలు రాస్తారు.

కానీ ఈ కథనం తప్పయితే దాన్ని ఖండించాలి లేదా దానివల్ల ఎవరికైనా నష్టం జరిగి ఉంటే మీ కథనం వల్ల నాకు నష్టం జరిగింది అంటూ సదరు జర్నలిస్టులకు అలాగే యాజమాన్యం నుంచి సమాధానం రాబట్టాలి, లేదంటే కోర్టులో ఛాలెంజ్ చేసుకోవాలి, కానీ ఏ వ్యక్తి ఫిర్యాదు లేకున్నా ఒక సంఘం ఫిర్యాదును ఆధారం చేసుకొని జర్నలిస్టులను అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదు . ఇది జర్నలిస్టుల స్వేచ్ఛను హరించడమే.

జర్నలిస్టులో కూడా సంఘాలు ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వం మర్చిపోవద్దు. జర్నలిస్టులను బాధ్యులుగా చేసి జైల్లో నిర్బంధిస్తామంటే ఏ జర్నలిస్టు కూడా ఊరుకోడు అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తిస్తే




బాగుంటుంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ కేసును ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

### సిట్ విచారణ లేకుండానే ఎలా అరెస్ట్ చేస్తారు?

ఈ అంశంపై సిట్ ఏర్పాటుచేయడమే తప్పు. ఎలాగూ ఏర్పాటుచేశారు కనుక సీనియర్ అధికారి సజ్జన్నారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిట్ నిజాలని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉన్నది. ఈ కథనం రాసిన జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నట్టే.. ఎన్టివిలో ఎవరి మీద అయితే కథనం వచ్చిందో వారిని కూడా సజ్జనార్ నేతృత్వంలోని సిట్ అధికారులు విచారిస్తారా అని నేను ప్రశ్నిస్తున్నాను. వారిని కూడా విచారించి వారి ఫోన్లను సీజ్ చేసి వాస్తవాన్ని ప్రజలకు మీడియాకు తెలియ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

## ఎన్టీవీ చైర్మెన్‌ను అరెస్ట్ చేసి రోకలిబండలు ఎక్కిస్తేనే కుట్ర కోణం తెలుస్తుంది

- **ఈ ఫేక్ న్యూస్‌కు తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రికి, ముఖ్యమంత్రి-హెూంమంత్రి కి, ఆంధ్ర సినిమా లాబీకి ఎక్కడో సంబంధం ఉంది**
- **సిట్ వేయాల్సింది న్యూస్ ట్యాంపరింగ్ మీద.. ఫోన్ ట్యాపింగ్ మీద కాదు**
- **నైతిక విలువలు పాటించని ఛానెల్స్ లో పనిచేయొద్దని మహిళా జర్నలిస్టులకు పిలుపు**
- **మీరు ఏ మొఖం పెట్టుకోని ఇంకా భక్తి , వనిత చానళ్లు, కోటి దీపోత్సవాలు నడిపిస్తారు?**
- **ఐ బొమ్మ రవికి ఒక న్యాయం ఎన్టీవీ చౌదరికి మరో న్యాయం ఉండకూడదు**
- **జర్నలిస్టుల అరెస్టును ఎక్స్ వేదికగా ఖండించిన బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



హైదరాబాద్:ఆంధ్ర పెత్తందారీ దాదాగిరి-తెలంగాణ ముఖ్యమంత్రి గులాంగిరి కి మళ్లీ బలి పశువులు అయింది తెలంగాణ బహుజన బిడ్డలే. జర్నలిస్ట్ లు దొంతు రమేష్, చారి, సుధీర్ లను వెంటనే విడుదల చేయండి. వారు కేవలం పావులు మాత్రమే.

ఒక మహిళా ఉన్నతాధికారి – ఒక సీనియర్ మంత్రిపై అసభ్య కరమైన వార్తలను ప్రచురించడం యాదృచ్ఛికం కాదు. ఇది ఒక లోతైన కుట్ర తోనే జరిగిందని నా అభిప్రాయం. నిజానికి పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకొని రోకలిబండలు ఎక్కించాల్సింది ఎన్టీవీ ఛైర్మన్ మీద. నిజానికి మీరు సిట్ వేయాల్సింది టెలిఫోన్ ట్యాపింగ్ మీద కాదు, న్యూస్ ట్యాంపరింగ్ మీద.

ఆయన పర్మిషన్ లేకుండా ఇలాంటి సెన్సేషనల్ వార్తలు రావు. ఛైర్మన్ కు రోకలిబండలు ఎక్కియ్యకుండా ఈ 'కుట్ర' ఎవరి సూచన మేరకు జరిగింది అన్నది తెలిసే అవకాశం లేదు. అది చేయకుండా ఆ వార్తను రిలే చేసిన చిన్న చిన్న తెలంగాణ ఛానల్స్ పై కేసు పెట్టడం 'ఎవరినో' కాపాడడానికి, ఎవరి మీదనో కక్ష తీర్చుకోవడానికి చేస్తున్న హడావిడి అనేది క్లియర్ గా తెలుస్తోంది .

ఈ ఫేక్ న్యూస్ కు తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రికి, ముఖ్యమంత్రి-హెూంమంత్రి కి, ఆంధ్ర సినిమా లాబీకి ఎక్కడో సంబంధం ఉంది. ఇక్కడ ఏదో లోతైన కుట్ర విచ్చలవిడి అక్రమ సంపాదన కోసం జరిగింది. అత్యాచారం కేసులో చనిపోయిన దిశ- నేడు వికృత రాజకీయ క్రీడలో బలి అవుతున్న మహిళా ఉద్యోగులు వేరు వేరు కాదు.

ఐబొమ్మ రవికి ఒక న్యాయం ఎన్టీవీ చౌదరికి మరో న్యాయం ఉండకూడదు. మీరు ఆయన్ని అదుపులోకి తీసుకోకపోతే నిజం చెప్పించక పోతే మీరు ప్రభుత్వ అధినేతను కాపాడడానికి అటెన్షన్ డైవర్ట్ చేస్తున్నారు అని అనుకోవాల్సి ఉంటుంది.

సజ్జన్నార్ గారూ?

ఆంధ్ర పెత్తందారీ చానల్లకు ఒకన్యాయం, తెలంగాణ చానళ్లకు, జర్నలిస్టులకు మరో న్యాయం ఎట్ల ఉంటది రేవంత్‌రెడ్డి? డీజీపీ గారూ? ఎన్టీవీ ఎంటర్‌టైన్‌మెంట్ మహిళల మీద ఘోరమైన ఫేక్ న్యూస్ (మీరే ఒప్పుకున్నారు) నడిపే మీరు ఏ మొఖం పెట్టుకోని ఇంకా భక్తి , వనిత చానళ్లు, కోటి దీపోత్సవాలు నడిపిస్తారు?

# రిజిస్ట్రేషన్ రుసుము..తీగ లాగితే.. కదులుతున్న డొంక...!

(మొదటి పేజీ తరువాయి)

లావాదేవీలు పూర్తయ్యాయి. సాఫ్ట్‌వేర్‌లో లోపాలు ఉంటే... దస్త్రాలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు మిన్నకున్నారు. 2020లో ప్రైవేటు సంస్థ ద్వారా ప్రారంభమైన ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు... అనేక సాంకేతిక లోపాలు కనిపించడం గమనార్హం. జనగామలో వెలుగుచూసిన సాగు భూముల రిజిస్ట్రేషన్ ఈ-చలానా చెల్లింపుల్లో మోసం వ్యవహారంలో రోజురోజుకు అనేక కొత్త విషయాలు బహిర్గతం అవుతున్నాయి. ఎసిబి ఎస్పీ సింధుశర్మ నేతృత్వంలోని హైలెవెల్ కమిటీ ఈ వ్యవహారంపై అన్వేషణ ప్రారంభించింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ప్రకారం... భూమి మార్కెట్(బుక్ వాల్యూ) విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీ, మ్యుటేషన్‌కు ఎకరాకు రూ.2,500, పాస్ పుస్తకానికి రూ.350, హరితపన్నుగా రూ.50... ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా చెల్లించాలి. మార్కెట్ విలువ ఆన్‌లైన్‌లో ముందుగానే నిర్ధారించి ఉంటుంది. సర్వే నంబరును ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే ఎంత చెల్లించాలనేది కంప్యూటర్ తెరపైన కనిపిస్తుంది. చెల్లింపుల్లో ఏ ఒక్క రూపాయి తక్కువైనా ఆ రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా తిరస్కారానికి గురవుతుంది. కానీ, 4,800 లావాదేవీల్లో 1శాతం రుసుం మాత్రమే చెల్లించినా ఎక్కడా రిజిస్ట్రేషన్ రిజెక్ట్ అవలేదు. ధరణి/భూభారతి పోర్టల్‌లో ఉన్న బలహీన సాంకేతికత అక్రమ లావాదేవీలకు ఆస్కారం కల్పించిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ధరణిని ప్రైవేటు సంస్థ నిర్వహించగా, ఇప్పుడు భూభారతి ఎన్ఐసీ చేతిలో ఉంది. ధరణి నుంచి భూభారతిగా మారిన తర్వాత కొనసాగిన లోపాలు, ప్రస్తుతం వెలుగు చూసిన ఈ-చలాన్ల సొమ్ము దారిమళ్లింపునకు అనుమతిచ్చిన సాఫ్ట్‌వేర్ బలహీనతలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించింది. సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు వీటిపై ఎన్ఐసీ నిపుణులతో చర్చిస్తున్నట్లు సమాచారం. సాగు భూముల రిజిస్ట్రేషన్లకు అత్తెసరు ఛార్జీలు చెల్లించినా వాటిని ఆమోదించి డీడ్స్‌పై సంతకాలు చేసిన తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ సెంటర్‌లో చలానా చెల్లించి నిర్దిష్ట తేదీన తహసీల్దారు-సంయుక్త సబ్ రిజిస్ట్రార్ వద్దకు భూముల క్రయ, విక్రయదారులు, నలుగురు సాక్షులు కూడా వస్తారు. పాసుపుస్తకాలను, ఫొటోలను, సెల్ నంబర్లను పరిశీలించుకోవడం, రికార్డుల్లో ఉన్న వ్యక్తి, హాజరైన యజమాని ఒక్కరేనా అనేది తేల్చుకోవడం తహసీల్దారు బాధ్యత. దీంతోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లించారా అనేది కూడా తప్పనిసరిగా పరిశీలించడమనేది మరో ముఖ్యమైన విధి. ఈ విషయంలో ధరణి ఆపరేటర్ ముఖ్య సహాయకుడిగా పనిచేయాలి. కీలక బాధ్యతల విషయంలో తహసీల్దార్లు, ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర అంశంగా రెవెన్యూ శాఖ భావిస్తోంది.

# వాహనాలకు అతి వేగంగా నడిపితే కఠిన చర్యలు

## మోత్కూరు ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు

**మోత్కూరు, జనవరి 14 (వార్త వేదిక సూర్య):** ఆర్టీసీ డ్రైవర్లు తమ వృత్తి కేవలం ఉద్యోగమే కాకుండా సేవా దృక్పథంతో వాహనాలకు నడపాలని మోత్కూరు ఇన్స్‌పెక్టర్ సి. వెంకటేశ్వర్లు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలల్లో భాగంగా బుధవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలో పోలీసులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్లు ధరించి పట్టణ వీధులలో తిరుగుతూ సహారా రహదారి నిబంధనలపై సూచనలు చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాదారులతో స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, చిన్న నిర్లక్ష్యం చేసినట్లయితే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అనంతరం మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బందితో, ప్రయాణికులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం




నిర్వహించారు. వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలు డ్రైవర్ల చేతులల్లో ఉంటాయని, అందుకే విధి నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రధానంగా



మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వేగ నియంత్రణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంపల్లి సతీష్, ఏ.ఎస్.ఐ వెంకన్న, ఫైర్ సిబ్బంది జి రవీందర్,, సిహెచ్ జితేందర్,, జె అంజయ్య,, ఎండి సిద్ధిక్, పోలీస్ సిబ్బంది, వాహనదారులు ప్రయాణికులు పాల్గొన్నారు.







## గోపరాజుపల్లిలో ముగ్గుల పోటీలు

**వలిగొండ, జనవరి 14(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సలిగంజి పృధ్వి, పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సాంప్రదాయ ముగ్గులు వేశారు. విజేతలకు,ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దుప్పల్లి సర్పంచ్ మహమ్మద్ జావిద్, గోపరాజుపల్లి ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి, వార్డు మెంబర్లు మేడి కుమార్, కట్ట లావణ్య సురేష్, మంటిపల్లి నరేష్, నీలం నరేష్, కారోబార్ వనం జనార్ధన్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 14(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం, మండలంలోని కనుముకుల గ్రామం పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం కన్నుల పండువగ జరిగింది. బిఆర్ ఎస్ మాజీ వైస్ ఎంపీపీ పాక




వెంకటేష్ యాదవ్ కవితా దంపతులచే కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్లు కోట పుష్పలత మల్లారెడ్డి, అంకం వినోద్ , కనుముకుల గ్రామ ఉపసర్పంచ్ పడమటి మహి పాల్ రెడ్డి, ప్రతినిధులు భోగ చంద్రశేఖర్ ,రంగ మధు, ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్ , వే శాల మురళి, కూరపాటి బాబు, బత్తుల బాలాజీ, సుభాష్, ముత్యాలు, బాలకృష్ణ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 14(వార్త వేదిక సూర్య):** మండలంలోని మెహర్ నగర్ గ్రామంలో భోగి సంక్రాంతి, పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ చిలివేరు లక్ష్మయ్య




గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి రూ.3,016, ద్వితీయ బహుమతి రూ. 2,516, తృతీయ బహుమతి రూ.2,016, చతుర్ధి బహుమతి రూ.1,516, పంచమ బహుమతి రూ. 1,016 అందజేశారు .ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువేరు లక్ష్మయ్య , ఉపసర్పంచ్ కేసారం పూజిత సంపత్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ చెక్క అశోక్, రాసునూరి సువర్ణ శ్రీనివాస్, రాసునూరి రేణుక లింగస్వామి, కళ్లెం సాయిలు, గ్రామ సెక్రెటరీ యాదగిరి, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆశ వర్కర్ కడారి కవిత, వీబి కే రాసునూరి అందాలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు సంక్రాంతి కానుక అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్

**వలిగొండ, జనవరి 14(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన , గంగాధరి బిక్షపతి, బండారి మీనమ్మ,, వల్లందాస్ శారద, బండారి నర్సమ్మ, దుబ్బ నర్సమ్మ, గంగాదారి నర్సమ్మ, దొడ్డి ఎంకమ్మ, దొడ్డి నర్సమ్మ, బండారి సాయమ్మ, చిందం సోమమ్మ, ఖాజాబీ, బండారి సాయమ్మ, శివరాత్రి భూమమ్మ, పల్లె ఐలమ్మ,, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ఇద్దరికీ బండారి ఐలమ్మ,సుమిత్రకి బుధవారం



ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమిటి జంగారెడ్డి సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ టీం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## ఉల్లాసంగా.... ఉత్సాహంగా... మహిళలు...

### రంగురంగులతో భోగి ముగ్గులు.. వాకిట్లో మెరుస్తున్న భోగి ముగ్గులు...

**మోత్కూరు, జనవరి 14 (వార్త వేదిక సూర్య):** భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు ఉల్లాసంగా... ఉత్సాహంగా రంగురంగులతో భోగి పండుగ ముగ్గులతో పాటు పతంగులను గీశారు. తమ ఇండ్ల ముందు గతంలో నుంచి వస్తున్న పాత సాంప్రదాయాలను పాటిస్తూ ముగ్గు మధ్యలో అవు పేడ , వివిధ పప్పు దినుసులు, బొబ్బర్లు, రేగుపండ్లు పెట్టారు. ఈ ఆకర్షణీయమైన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి.





## ముగ్గుల పోటీలో ప్రథమ విజేతగా నిలిచిన రమ్య

### బహుమతులను అందించిన పోత్నక్ ప్రమోద్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 14(వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలోని 10 26 వార్డులకులి సంబంధించిన మహిళ మణులందరికీ హౌసింగ్ బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముగ్గుల పోటీలను నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

మొదటి బహుమతిగా ఎ.రమ్య పదివేల రూపాయలు రెండవ బహుమతిగా పూజిత 5000 రూపాయలు మూడవ బహుమతి గీత 3500 4 బహుమతిగా క్రితిక 3000 ఐదవ బహుమతిగా కవిత 2500రూపాయలతో పాటు కన్సోలేషన్ బహుమతులుగా యాదమ్మ,భానుశ్రీ,లిఖిత ముగ్గురికి మూడు వేల రూపాయలు చొప్పున కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి నరేష్ గారి సౌజన్యంతో క్యాష్ ప్రైజ్ అందజేయడం జరిగింది. ముగ్గుల పోటీలలో సుమారు 135 మంది మహిళలు పాల్గొనగా 8 మందిని ప్రత్యేక బహుమతులుగా ఎంపిక చేసి మిగిలిన వారికి కన్సోలేషన్ బహుమతిగా ప్రతి ఒక్కరికి పండుగ సందర్భంగా చీరను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్, దొనకొండ వనిత మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, కాంగ్రెస్ నాయకులు బింగి భిక్షపతి వార్డు అధ్యక్షులు అమానతుల్లా , శీలం క్రాంతి రెడ్డి, చెన్న శ్రీనివాస్ , హీరేకార్ శివ, చెన్న సందీప్ , నితిన్ భూపాల్ రెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో కంఠమహేశ్వర స్వామికి బోనాలు

**మోత్కూరు, జనవరి 14 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గౌడ కులస్తులు బుధవారం నాడు భోగి పండుగలు పురస్కరించుకొని తూర్పు, పడమర కంఠమహేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో బోనాలను తీసుకెళ్లి సమర్పించారు. కంఠమహేశ్వర స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ గత 6 ఏళ్లుగా కంట మహేశ్వర స్వామికి బోనాల సమర్పిస్తున్నామని, తమ కుటుంబాలను పాడి పంటలను కాపాడాలని కంఠమహేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బుర్ర కృష్ణ, బత్తిని శ్రీనివాస్, లోడే యాదయ్య , సుధాగాని కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గొడిశాల రవి, బుర్ర రమేష్, బైరు యాకస్వామి , బుర్ర రామస్వామి, బుర్ర సోమన్న, గనగాని చంద్రయ్య , బుర్ర లచ్చయ్య, బుర్ర అయిలయ్య, నర్సయ్య, బీసు భాస్కర్ , బుర్ర వెంకన్న, గనగాని రమేష్, ఆంజనేయులు, పరమేష్, బుర్ర పూలమ్మ, బుసిగంపల సోమక్క, గొడిశాల మానస, బుర్ర లక్ష్మి , మంజుల అశ్విని బుర్ర యదయ్య , మొరిగాల రాజయ్య , బుర్ర పరుష రాములు మొరిగాల వెంకన్న, కారుపోతుల వెంకన్న, సోనీ , మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ రంగనాథ గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**మోటకొండూరు, జనవరి 14(వార్త వేదిక సూర్య):** మోటకొండూర్ మండలం చాడ గ్రామంలో శ్రీ సీతారామ ఆలయంలో సర్పంచ్ ఆకుల శ్రీనివాస్,ఆలయ ధర్మకర్త మామిడి అలివేల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ గోదాదేవి కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూమయ్య వార్డు మెంబర్లు వెంకన్న ,మైసయ్య, మహేష్ ,శ్రీశైలం గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం

**వలిగొండ :జనవరి 14 (వార్త వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆత్మకూరు మండలం రాయిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో వలిగొండ టీం ప్రథమ బహుమతిని గెలుచుకుందని కెప్టెన్



లోడే శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టీం సభ్యులని అభినందించారు. వలిగొండ టీం లో శ్రీకాంత్, సురేష్ ,నవీన్ ,సురేష్, ప్రవీణ్, రాము, సన్నీ ,శ్రీరామ్, నందు ,రాకేష్ ,చందు ,మహేష్ పాల్గొన్నారు.

## మేడికుంటపల్లిలో సంక్రాంతి సందర్భంగా భోగి మంటలు

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మేడికుంట పల్లి గ్రామంలో సంక్రాంతి సంధర్భంగా భోగి మంటలు వేసి వేడుక జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు.సింధూజ,



పన్నాల.అనంత రెడ్డి, శ్రవణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విఠల్ రెడ్డి,సిద్దారెడ్డి,విష్ణు రెడ్డి, నరేష్ రెడ్డి,సిద్ధులు, ప్రతాప్ రెడ్డి సంధ్య, రేణుక, స్వాతి, వందన తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామికి అభిషేకం..

**మోత్కూరు, జనవరి 14 (వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జటంగిబావిలో శ్రీ మల్లన్న ,కేతమ్మ,,మేడలమ్మ దేవతలకు భోగి పండుగ ను పురస్కరించుకొని



బుధవారం నాడు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ దేవతలకు భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి అమ్మ వార్ల కు నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను, పాడి పంటలను చల్లంగా చూడాలని పూజలు చేశారు. పూజా కార్యక్రమాలు అర్చకులు మోత్కూర్ ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల జటంగి మల్లయ్య, సారగొల్ల వీరబోయిన గట్టయ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## వైస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**-కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి**

**ఆత్మకూరు (ఎం), జనవరి 14 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామంలో వైస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ ..మహిళలు ప్రతి క్రీడల్లో, రాజకీయాల్లో, ఊరి బాగోగుళ్ళో ముందుడలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు బియ్యం అందజేత


**మోత్కూరు, జనవరి 14 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురికి బుధవారం నాడు శ్రీ రాజామాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం చొప్పున పంపిణీ




చేసినట్లు ఆ ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, మనోజ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ రామ, విజయ్ రెడ్డి, అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం

**మోత్కూరు: జనవరి 14 ( వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం బుధవారం నాడు భక్తిశ్రద్ధల మధ్యలో



అంత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ముప్ప వెంకట్ రెడ్డి, అమనిగంటి వెంకట్ రెడ్డి, దర్శనం వెంకన్న, చ్వోల్లేటి నరేష్ రామచంద్రు తదితరులు. పాల్గొన్నారు.

## కొండగడపలో కంఠ మహేశ్వర స్వామికి బోనాలు

**మోత్కూరు, జనవరి 14 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్



పరిధిలోని కొండగడప గ్రామంలో బుధవారం నాడు గౌడ కులస్తులు శ్రీ కంఠమహేశ్వర స్వామి కి. భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు..

## దాచారంలో మల్లన్నకు బోనాలు

**మోత్కూరు, జనవరి 14 ( వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం దాచారం గ్రామంలో బుధవారం గ్రామస్తులు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని మల్లన్న దేవునికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకెళ్లి సమర్పించారు. తమ కుటుంబాలను పాడి పశువులను పంటలను కాపాడాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం చుట్టూ ఎడ్లబండ్లతో గ్రామస్తులు ప్రదక్షిణలు నిర్వహించారు. ఆనందోత్సాహాల నడుమ యువకులు, మహిళలు, వృద్ధులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాచారం సర్పంచ్ కర్నే జ్యోతి గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గోదాదేవి అవతారమే భూమాత అవతారం

**చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్**

**చిలుకూరు బాలాజీ దేవాలయంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం పాల్గొన్న ప్రముఖులు, ప్రజాప్రతినిధులు**

**మొయినాబాద్ జనవరి14(వార్త వేదిక సూర్య):**
గోదాదేవి అవతారమే భూమాత యొక్క అవతారం అని కలియుగంలో మనందరం పుట్టినటువంటి అమ్మవారు సులభమైన మార్గంలో భగవంతుడిని
చేకూర్చునటివంటి దేవి గోదా భూదేవి అని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగనాబిన్ పేర్కొన్నారు. బుధవారం చిలుకూరు బాలాజీ దేవాలయంలోని అద్దాల మేడలో గోదాదేవి కళ్యాణాన్ని రంగనాయక స్వామితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దాల మేడలో నిర్వహించిన కళ్యాణంలో మామిడి తోరణాలు, రంగురంగుల పూల దండలతో అలంకరించిన అద్దాల మేడ భక్తులకు ఆకర్షిణీయంగా మారింది. వేధనం డితులు, పూజారులు గోదాదేవి కళ్యాణాన్ని నిర్వహిస్తుండగా ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రంగరాజన్ మాట్లాడుతూ ధరుణమానం 30 రోజుల పాటు సూర్యభగవానుడు ఈ మాసంలో ఎన్నో వ్రతాలు చేస్తారని తెలిపారు. తెల్లవారుజామున చేసి స్వామి వారి సన్నిధికి ఎంతో మంది అనుసంధానం చేసుకోవడానికి వస్తారని సూచించారు. ధరునమానంలో గోదాదేవి అమ్మవారి గొప్ప విశేష స్వామి వారే వరించి పెండ్లి చేసుకోవాలని ఆ పెండ్లి చేసుకోవడానికి శుభపరిణామంతో రంగనాయక స్వామిని వివాహు ఆడేందుకు ధరుణమాసం చివరి రోజు అని గుర్తు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించారు. దీంతో గోదాదేవి కళ్యాణం రంగనాయకుల స్వామితో ఘనంగా జరిగింది.కళ్యాణ మహోత్సవంలో ప్రముఖులు...ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిలుకూరు బాలాజీ సన్నిధిలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్



సునితమహేందర్రెడ్డి, తాజీమాజీ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షురాలు ముదిగొండ మంజుల రవి యాదవ్లతో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలతో పాటు మహామంగళహారతి సమర్పించారు.

పొటెత్తిన భక్తులు...చిలుకూరు బాలాజీకి మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకోని బింటనగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం దేవాలయంలో బక్తుల సందడి నెలకొంది. దీంతో ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కాకుండా దైవదర్శనానికి ఏర్పాట్లు చేశారు.




# ఈసారైనా బీసీలకు మోత్కూరు మున్సిపల్ పీఠం దక్కేనా..?

**మోత్కూరు, జనవరి 14 ( వార్త వేదిక సూర్య):**
మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మోత్కూరు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత రెండోసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి మున్సిపల్ పై జెండా ఎగర బోతుదన్న చర్చ మొదలైంది. 2018 ఆగష్టులో గ్రామ పంచాయితీ ఉన్న మోత్కూరు మున్సిపాలిటీగా ఏర్పడింది. 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులుగా విభజించారు. అందులో 8804 బీసీలను 22 54 ఎస్టీలు 87 ఓసి లు 14 55 మహిళను 6197 పురుషులు 6403 ఉన్నారు. కొత్తగా ఏర్పడిన మోత్కూరు మున్సిపాలిటీకి మొదటిసారి జరిగిన ఎన్నికల్లో చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వు కాగా తొలి చైర్మన్ గా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన తీపి రెడ్డి సావిత్రి మేఘా రెడ్డి ఎన్నిక కాగా 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత 4 ఏళు పూర్తయిన మున్సిపాలిటీ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టడంతో ఆ తదుపరి కూడా అదే సామాజిక వర్గానికి చెందిన గుర్రం కవిత బిబి లక్ష్మీనరసింహారెడ్డి ఎన్నికయ్యారు. ఈ దఫా రెండోసారి మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నందున జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ధక్కాల్సి ఉంది. కానీ...... ఈసారైనా బీసీలకు మోత్కూరు ఛైర్మెన్ పీఠం దక్కుతుందో లేదో అని మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేయనున్న బీసీ ఆశావహులలో ఉత్కంఠ నెలకొంది. బీసీ రిజర్వేషన్ కాకుంటే తమకైనా చైర్మన్ పీఠం దక్కాలని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆశావహులు కూడా ఆశిస్తున్నారు. మరో రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు తెలిసింది ఈ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే.

### మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ బీసీలకే కేటాయించాలి

**- శివార్ల శ్రీనివాస్ యాదవ్**

**బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు**



జనాభా ధమాషా ప్రకారం చూస్తుంటే బీసీలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు లేక బీసీలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. దేశ జనాభాలో అత్యధిక ఉన్న బీసీలు ఉన్నప్పటికీ క్రింది స్థాయిలో కూడా సరైన రిజర్వేషన్లు లేక బీసీలు రాజకీయంగా ఎదగలేక పోతున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మోత్కూరు మున్సిపల్ చైర్మన్ బీసీలకు కేటాయించేలా చర్యలు చేపట్టాలి.

# ఇక నుంచి ఉచిత మంచినీళ్లు

**-ఉప్పలపాడు సర్పంచ్ చిన్నం బీరప్ప**

**ఆత్మకూరు (ఎం), జనవరి 14 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప గ్రామ ప్రజలకు ఉచిత మంచినీళ్లు అందించడమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి



దేయంగా పనిచేస్తానని గ్రామంలో ఉన్న సమస్య నా సమస్య భావిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని భోగి,సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ఆడపడుచులకు ముగ్గుల పోటీ నిర్వహించి మొదటి



బహుమతి,రెండో బహుమతి ,మూడవ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్యాల స్వరాజలక్ష్మి , మాజీ ఎంపిటిసి మర్యాల వెంకటేష్, వార్డు మెంబర్లు ఆకుల పావని, గంధ మల్ల అయోధ్య, గంగాపురం పరమేశు, తీగల స్వప్న, రాంపాక నరసింహ, లోడి సునీత శ్రీకాంత్, చిన్నం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంగమ్మ బాలరాజ్, ఆంజనేయులు,మహేష్ ,నరేష్, రమేష్, సోమయ్య ,బిక్షపతి, అనిల్ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## పెద్దమ్మతల్లికి బోనాలు

**మోత్కూరు, జనవరి 14 ( వార్త వేదిక సూర్య):** ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా బుధవారం నాడు భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ తల్లీకి, గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అమ్మ వారికి వెండి కన్నులు, ఒడి బియ్యం పోసి తమ మొక్కులు తీర్చుకున్నారు. గడిబజార్,కొత్త బస్టాండ్, పోతాయి గడ్డ, సుందరయ్య కాలనీ, కొండాపురం, మంగలి గడ్డ, జామ చెట్ల బావి, ధర్మాపురం నుండి మహిళలు, పెద్దమ్మ తల్లి భక్తులు ఉదయం నుండే పెద్ద సంఖ్య లో అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మన్నే భీమయ్య, ,కోమటి మత్స్య గిరి, ఉపాధ్యక్షులు మొలకల రమేష్, డైరెక్టర్లు నల్ల నాగయ్య, మన్నే రాములు, కనుకు రాజు ముధిరాజ్ సంఘం నాయకులు బుంగపట్ల శ్రీహరి , కోమటి జనార్ధన్,మన్నే మల్లయ్య, బొల్లెపల్లి సీతయ్య,బండారు చిరంజీవి,బుంగపట్ల సత్యనారాయణ,చామకూర వెంకన్న,నిమ్మల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు ఏపూరి సోమన్నను మర్యాదపూర్వకంగా కలిసిన వెంకన్న



**మోత్కూరు: జనవరి 14 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ దేశ ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు కవి ఏపూరి సోమన్నను పట్టణ కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల వెంకన్న గుప్తా బుధవారం నాడు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమన్నకు శాలువా"ను కప్పి సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## భోగి పళ్ళు పోసి చిన్నారిని ఆశీర్వదిస్తున్న తల్లి

**మోత్కూరు: జనవరి 14 (వార్తా వేదిక సూర్య):** భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చిన్నారి స్మైలీకి భోగి పళ్ళు పోసి తల్లి మానస



ఆశీర్వదించారు. గత సాంప్రదాయాలను ప్రతిబింబిచేలా మహిళలు నేటికీ గుర్తు చేసుకుంటూ ఇలా ఇంకా కొనసాగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బంధువులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకై భారీకేడ్లు ఏర్పాటు

**మోత్కూరు: జనవరి 14 ( వార్త వేదిక సూర్య):**
మండలంలోని పాటిమాట్ల నుంచి దాచారం గ్రామానికి వెళ్లే రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకోకుండా బుధవారం నాడు దాచారం గ్రామ సర్పంచ్ కర్నె జ్యోతిబిబి వీరేశం సుమారు 30,000 (ముప్పై వేల) రూపాయల వ్యయంతో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాల




నివారణకై ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.. వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు జాగ్రత్తగా నడపాలని ఉద్దేశంతోనే ఈ బారికేడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేగం వద్దు...ప్రాణం ముద్దు అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకై చొరవ చూపాలన్నారు.






## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధల మధ్య కల్యాణ మహోత్సవం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 14 ( వార్త వేదిక సూర్య):**
మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ వెంకన్న గుట్ట శ్రీ గోదా సమేత శాలిగ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం గోదా-రంగనాథుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ ప్రతినిధులు వివేకానంద, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



సంప్రదాయ పూజా విధానాలు, వేద మంత్రోచ్చారణల నడుమ కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదాదేవి-రంగనాథుల కల్యాణం భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, సకల శుభఫలితాలను ప్రసాదిస్తుందని తెలిపారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కల్యాణ మహోత్సవానంతరం వివేకానంద, వెంకటేశ్వర్లు, వెంకటేష్, చంద్రయ్య, మహేష్ అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని దర్శించుకొని అన్నప్రసాదం స్వీకరించారు.

## రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు

- సయ్యద్ రూహి



**సికింద్రాబాద్ జనవరి 14(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టియుటిఎఫ్) రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి ఎంపిపిఎస్ ఆర్కేపురం ఎస్టీటి సయ్యద్ రూహి సంక్రాంతి మరియు కనుమ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## సంక్రాంతి సంబరాల్లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

**గట్టుప్పల, జనవరి14(వార్త వేదిక సూర్య):**
గట్టుప్పల మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలు బుధవారం స్థానిక సర్పంచ్ నామని జగన్నాథం దండు యాదగిరి రెడి స్థానిక కాంగ్రెస్ నాయకులు





ప్రారంభించారు. పలు జిల్లా మండలాల నుండి యువకులు తరలివచ్చి క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ పోటీల నిర్వాహకులు దోర్నాల భరద్వాజ్ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. యువకులు చెడు దారిన పడకుండా మంచి లక్ష్యం తో ముందుకు వెళ్లాలని కోరారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలు గురువారం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామని జగన్నాథం, దండు యాదగిరి రెడ్డి, కమ్మం లక్ష్మయ్య, దోర్నాల ఆంజయ్య, సామల యదయ్య, బిమాగాని మల్లేశం, పెదగని నరేందర్, బబ్రెడ్డి ,మొద్దు గణేష్ లాడే యదయ్య నవీన్ వేణు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ అమ్మవారికి వైభవంగా బోనాలు పండుగ

### ముఖ్యఅతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

**వలిగొండ; జనవరి 14(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మకు యాదవ సంఘం కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని దైవభక్తితో అమ్మవారికి బోనాలు సమర్పించినారు. వచ్చిన భక్తులకు అన్నదానం కసిరబోయిన లింగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు. మీడియాతో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటీ అనంతరెడ్డి మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామికే తమ్మ వారి కృపవలన గ్రామ ప్రజలు యాదవ సంఘం కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము 300 బోనాలు అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నామని అమ్మవారి కృప వలన గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరినారు .భక్తులకు యాదవ సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎలిమినేటి సురేష్,ఆవుల స్వామి, కసిర బోయిన మచ్చగిరి, రేఖ మచ్చ గిరి,జినుకల అశోక్, కసిర బోయిన నరసింహ, మద్రి అంజయ్య, రెబ సత్యనారాయణ కోయగురి మధు పెద్దగొల్ల మద్రి మచ్చ గిరి యాదవ సంఘం కుటుంబ సభ్యులు యువ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళల్లో సృజనాత్మకత వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు

### 11వ వార్డు న్యూ మారుతి నగర్‌లో ముగ్గుల పోటీలు

**నల్లగొండ, జనవరి 14 (వార్తా వేదిక సూర్య):**
మహిళల్లో సృజనాత్మకత వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. బుధవారం 11 వ వార్డులోని న్యూ మారుతీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూ మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని వినాయక చవితి, సంక్రాంతి, దసరా లాంటి పండుగలు ఒకే చోట అందరూ కలిసి చేసుకోవడం అభినందనీయమని అన్నారు. మహిళలలో ఎంతో నైపుణ్యత ఉంటుందని అన్నారు. రోజు రోజుకు మహిళ జనాభా తగ్గుతుందని, బాలికలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. న్యూ మారుతి నగర్ సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 11 వ వార్డు అభివృద్ధి కోసం ఐక్యమత్యంగా కలిసి పనిచేద్దామని విజ్ఞప్తి చేశారు.

ముగ్గుల న్యాయ నిర్ణయితలుగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సిఐటియు శ్రామిక మహిళ పట్టణ నాయకురాలు ఆవుల అనురాధ వ్యవహరించారు. అనంతరం మొదటి బహుమతి శివ కోటి స్వాతి, ద్వితీయ బహుమతి మెగావత్ సోను, తృతీయ బహుమతి వట్టిపల్లి వనజ, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది.



న్యూ మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాలే నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేఘావత్ కొండ నాయక్, గౌరవ అధ్యక్షులు ఉప్పరి నరసింహ. ఉపాధ్యక్షులు వట్టిపల్లి వెంకన్న. గౌరవ సలహాదారులు సుంకిరెడ్డి నర్సిరెడ్డి. బల్లెం పాండరయ్య జిల్లపల్లి శంకర్. ఓర్సు శ్రీనివాస్ . కార్యవర్గ సభ్యులు ఈగల వెంకటరెడ్డి జగన్నాథం శీను. బొమ్మపాల వెంకన్న, నాగేందర్, విగ్నేష్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు లోగిళ్లలో పండుగ సందడి

### భోగి మంటలతో మొదలైన సంక్రాంతి ఉత్సవాలు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 14 (వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాలు పండుగ కళను సంతరించుకున్నాయి. మూడు రోజుల ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజైన భోగిని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంతో జరుపుకున్నారు.

తెల్లవారుజామునే భోగి మంటలు వేసి, పాత వస్తువులను అగ్నికి ఆహుతి చేస్తూ "చెడు పోయి.. మంచి రావాలని" ప్రజలు కోరుకున్నారు. ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో పండుగ వాతావరణం నెలకొంది. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ?బాబూల్ రెడ్డి నగర్‌లో వేడుకలు: స్థానిక మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## భోగిమంటల్లో విబిజీ రాంజీ జీవో పత్రాలు దగ్ధం

**నల్లగొండ, జనవరి 14 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ లోని 11 వ వార్డు అర్బన్ కాలని లో భోగి పండుగ సందర్భంగా బుధవారం ఉదయం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం అని విబిజి రాంజీ పథకం జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పని లేని సమయంలో పని కల్పించడం కోసం ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పు



చేసి విబిజి పథకంగా పేరు మార్పు చేసి రాష్ట్రాలు 40 శాతం కేంద్రం 60 శాతం నిధులు ఇవ్వాలని నిర్ణయించడం ద్వారా ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు వెంటనే విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్తు, విత్తన సవరణ చట్టాలను 19 న నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగు నిరసన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా నాయకులు వడ్డే దనమ్మ, మొగిలిపాలెం ఇందిరా దండుగల శేఖర్ కళ్యాణి జ్యోతి రేణుక స్వాతి లక్ష్మణ్ చందన తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

### -క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది కాబట్టి ఆటలను ప్రారంభించిన ప్రారంభించిన పేర్వాల గ్రామ సర్పంచ్ టేకులపల్లి నాగయ్య

**దేవరకొండ జనవరి 14(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం నేరేడు గుమ్మ మండలంలోని పేర్వాల గ్రామంలో యువత అన్ని రంగాల్లో రాణించాలని పేర్వాల గ్రామ సర్పంచ్ టేకులపల్లి నాగయ్య ఉపసర్పంచ్ టేకులపల్లి రాములమ్మ సత్యనారాయణ.బుధవారం కాబట్టి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని వారు అన్నారు. క్రీడలలో యువతను రాణించాలని ఆయన సూచించారు.యువతకు అండగా ఉంటానని ఆయన తెలిపారు ఈ క్రీడలు సంక్రాంతి సందర్భంగా నిర్వహించడం జరిగినది అదే కాకుండా ప్రతి సంవత్సరం ఇంకా పెద్ద ఎత్తున క్రీడలు నిర్వహించబోతామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య ఉపసర్పంచ్ టేకులపల్లి రాములమ్మ సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ పేర్వాలవెంకటయ్య వార్డు సభ్యులు టేకులపల్లి సతీష్ యాదవ్ అచ్చి కన్యకా పరమేశ్వరి



దావీదు మార్పురాకుల ప్రవీణ్ గౌడ్ మారుపాకుల శివ గౌడ్ టేకులపల్లి అంజయ్య యాదవ్ నేతల వెంకటయ్య యాదవ్ టేకులపల్లి కన్నా యాదవ్ గిరి రామకృష్ణ గౌడ్ కాటిక వెంకటయ్య



యాదవ్ కత్తుల బిచ్చయ్య గిరి శీను గౌడ్ ఆర్గనైజర్ రాము అనిల్ యాదవ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

మొదటి బహుమతి 100 16 దాత స్థానిక సర్పంచ్ టి నాగయ్య ఇవ్వడం జరిగినది మొదటి బహుమతి శివ యాదవ్ టీం గెలవడం జరిగినది రెండో బహుమతి అంబేద్కర్ సంఘం క్రీడాకారులు గెలవడం జరిగినది రెండో బహుమతి దాత తోకల అనిల్ 5016 ఇవ్వడం జరిగినది ఈ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడం జరిగినది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు క్రీడాకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.






## బాదేపల్లి రాములు గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ, జనవరి 14 (వార్త వేదిక సూర్య): చింతపల్లి మండల పరిధిలోని గొడకోండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బాదేపల్లి నిరంజన్ గౌడ్ తండ్రి బాదేపల్లి రాములు గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అలువాల జంగయ్య, మద్దెల కృష్ణ,జిట్ట జగన్,కృష్ణయ్య, జంగయ్య, మహేష్,గ్యార పోషయ్య,రవి,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**-క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది**

**-క్రికెట్ టోర్నమెంట్‌నీ ప్రారంభించిన బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

దేవరకొండ, జనవరి 14 (వార్త వేదిక సూర్య): యువత అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజక వర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.బుధవారం కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు



బొడ్డుపల్లి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.యువతకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కావాటి వెంకటేష్,పిల్లి పరమేష్,పంది హరికృష్ణ,పంది శ్రీరాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత పూరితండాలో వాలీబాల్, కబడ్డీ పోటీలు ప్రారంభం

**బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్**

దేవరకొండ, జనవరి 14 (వార్త వేదిక సూర్య): చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంత పూరి తండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక యువత కోరిక మేరకు తన గ్రామంలో వాలిబాల్, కబడ్డీ పోటిలను



ప్రారంబించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్లే నాయక్ బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్,కేతావత్ కిషన్ నాయక్,కేతావత్ శ్రీను,పరమేష్ ఇస్లావత్, నర్సింహ నాయక్, మల్లేష్,నవీన్, హరికృష్ణ కేతావత్,మోతిరాం నాయక్,చంటి, నరేష్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ (వెంకటేశ్వర స్వామి) కళ్యాణ పత్రిక ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 14 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్‌లోని వలిగొండ రోడ్‌లో గల శ్రీ అలివేలు,పద్మావతి సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ వెంకటేశ్వర స్వామి వార్ల రజతోత్సవం కళ్యాణ పత్రికను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ స్వామి వారి



దయతో రజతోత్సవ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్,ఉష్కగుల శ్రీను,చింతల దామోదర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం, గుజ్జుల సురేందర్ రెడ్డి,మంచికంటి భాస్కర్ గుప్తా,ఆరుట్ల లింగస్వామి,కాసుల వెంకటేష్, తొర్పునూరి మల్లేష్,నల్ల పర్వతాలు,గణేష్, నకరకంటి శ్రీశైలం,ఊదరి మారయ్య, యాదయ్య, చేవగోని మహేష్,గంగిరెడ్డి నాగలక్ష్మి,జక్కర్తి శేఖర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు సంతోష్ లు పాల్గొన్నారు.





# శరీరానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు

**- నల్లగొండ జిల్లా డీఎస్పీ శివరాం రెడ్డి**

నల్లగొండ, జనవరి 14 (వార్తా వేదిక సూర్య): క్రీడలు శరీరానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని డీఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. బుధవారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా



గ్రామాల్లో క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్, గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, వార్డ్ మెంబర్ నాతి కిరణ్ , డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్ మాజీ ఎంపిటీసిలు అరూరి శ్రీను, నేలికంటి నర్సింహా, నాయకులు నాతి వెంకటరమయ్య దేశబోయిన లింగస్వామి, సూరకంటి మోహన్ రెడ్డి, దేశబోయిన నర్సింహా, బొంతల సాయి ప్రసాద్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను,గోలి సాయికిరణ్, కునూరు గణేష్ , శ్రీశాంత్,అరూరి పవన్, అరూరి నర్సింహా, గ్రామ పెద్దలు, యువక ులు, క్రీడాకారులు, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.





## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై

# సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

- **సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్**
- **జనవరి16,17,18, తేదీలలో చండూరు, గట్టుప్పల మండలలా వ్యాప్తంగా జరుగు జీపుజాతాను జయప్రదం చేయాలి**
- **జనవరి 19న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలి**

చౌటుప్పల్, జనవరి 14 (వార్త వేదిక సూర్య): కేంద్రంలోనిమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. బుధవారం రోజున చండూరు మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో కరపత్రం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుండి ప్రజలపై బారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్ వ్యాపారులకు కారు చౌకగా అప్పజెప్పుతోందని ఆయన అన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వినాశకరమైన నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ యజమానులకు దార దత్తం చేస్తున్నాడని, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 2005 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తుంగలో కూలీలకు పనులు చేసే అవకాశం లేకుండా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు. విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి ప్రజలపై విద్యుత్ బారాలు మోపుతుందని మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాల ను ప్రజలు ప్రజాస్వామికవాదులు ఐక్యమై తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జనవరి 16, 17, 18 తేదీలలో చండూరు, గట్టుప్పల మండల కేంద్రాల్లో జరుగు జీపు జాతను, నల్లగొండలో ఈనెల 19న జరిగే ముగింపు సభకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన అన్నారు. అనంతరంనేర్మట గ్రామంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బీపంగి నాగరాజు, ఇర్గి యాదయ్య, యూనియన్ నాయకులు కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, కలమ్మ, రేణుక, అలివేలు, రవమ్మ, చంద్రమ్మ, ముత్తమ్మ, బక్కమ్మ, ఎల్లమ్మ,రేణుక, చినరాజు, పెద్ద వెంకన్న, కృష్ణయ్య, రమేష్, శ్రీరాములు,నేర్మట గ్రామ రైతులు బండమీది అంజయ్య, గుయ్యని బిక్షమయ్య, మాధగోని యాదయ్య, రావుల శ్రీను, బిక్షం, దాసరి రాములు, బొమ్మర గోని యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ**

నల్లగొండ,జనవరి 14 (వార్త వేదిక సూర్య): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి మహిళలకు కబడ్డీ పోటీలు, ఆట-పాట-మాట కార్యక్రమం 11 వ వార్డు కతాల్ గూడెం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం కూలి చేసుకునే మహిళలు పండుగ సందర్భాల్లో ఆహ్లాదం కోసం కాసేపు ఆడుకోవడం కోసం ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్న మహిళలను అణిచి వేయాలని వంటింటికే పరిమితం చేయాలని చూస్తున్న మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేసారు.



# చౌటుప్పల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చౌటుప్పల్, జనవరి 14 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీలో 16వ వార్డు చెరుకు బావి కాలనీ, తంగేడు పెళ్లి, కాలనీలో అఖిల భారత మహిళా సంఘం, మరియు డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ, చౌటుప్పల్ మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని పురుషులతో సమానంగా పోరాడే హక్కు ఉద్యోగం చేసే హక్కు ప్రభుత్వం కల్పిస్తుందని హక్కుల సాధన కోసం పోరాటంలో మహిళలు ముందుండాలని కోరారు ఏ ఉద్యమమైన మహిళలు ముందున్నప్పుడే సాధించుకున్నామని గుర్తు చేశారు దేశంలో మనువాదం మహిళా హక్కులను అనిచివేస్తుందని మనువాదం వ్యతిరేకంగా మహిళలు ముందుండి పోరాడాల్సిన సమయం వచ్చిందని రాజకీయంగా మహిళలు రాణించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు బండారు నరసింహ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు మహిళా సంఘం



జిల్లా కమిటీ సభ్యురాలు బత్తుల జయమ్మ డివైఎఫ్ఐ నాయకులు దాసరి శివ ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాష్ నాయకులు సిలువేరు జంగయ్య చీకూరి ఈ దయ కొంగరి కనకయ్య బొడ్డు రాజు రాములు పంతంగి సోమరాజ్ వీరమల్ల యాదయ్య యాదమ్మ సంధ్య ఎల్లంకి సైదులు బండారు విక్రమ్ నాగమణి వెన్నెల ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ రాహుల్ సెంచరీ..



## న్యూజిలాండ్ టార్గెట్ 285

రాజ్‌కోట్: మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్, న్యూజిలాండ్ మధ్య రెండో మ్యాచ్ జరుగుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియా 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (112*; 92 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో మెరిశాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (56; 53 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) వరుసగా రెండో అర్ధ శతకం చేశాడు. శ్రేయస్ అయ్యర్ (8) నిరాశపర్చగా.. రోహిత్ శర్మ (24), విరాట్ కోహ్లీ (23), రవీంద్ర జడేజా (27), నితీశ్ రెడ్డి (20) పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్ 3, జేమీసన్, ఫౌక్స్, జేడెన్ లెనాక్స్, మైకేల్ బ్రాస్‌వెల్ ఒక్కో వికెట్ పడగొట్టారు.
ఓపెనర్లు రోహిత్, గిల్ తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించారు. రోహిత్‌ను క్రిస్టియన్ క్లార్క్ వెనక్కి పంపాడు. ఒక దశలో 99/1తో పటిష్ఠ స్థితిలో నిలిచిన భారత్.. గిల్, కోహ్లీ, శ్రేయస్ వరుసగా పెవిలియన్ చేరడంతో 118/4తో కష్టాల్లో పడింది. 1827 ఓవర్ల మధ్య భారత బ్యాటర్లు ఒక్క బౌండరీ కూడా కొట్టలేదు. ఈ క్రమంలో జడేజాతో కలిసిరాహుల్, ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టాడు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 88 బంతుల్లో 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. జడ్డూ మైకేల్ బ్రాస్‌వెల్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం నితీశ్‌తో జతకట్టిన.. రాహుల్ 52 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. నితీశ్‌ను ఫౌక్స్ ఔట్ చేయగా.. కాసేపటికే హర్షిత్ రాణా (2)ను జేడెన్ లెనాక్స్ పెవిలియన్‌కు పంపాడు. అప్పటికి 87 పరుగులతో ఉన్న రాహుల్ జేమీసన్ వేసిన 49 ఓవర్‌లో ఫోర్, సిక్స్ కొట్టి శతకం (87 బంతుల్లో) అందుకున్నాడు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. నం.1 స్థానం సొంతం చేసుకున్న విరాట్ కోహ్లీ



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తాజాగా ఐసీసీ విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో నం.1 స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. దాదాపు నాలుగేళ్ల తర్వాత అతడు ఈ ఘనతను సాధించాడు. విరాట్.. చివరిసారిగా జులై 2021లో నం.1 ర్యాంకులో ఉన్నాడు. వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో అతడి అద్భుత ప్రదర్శన కారణంగా టాప్‌లోకి దూసుకెళ్లాడు. ఈ మ్యాచ్‌లో అతడు 91 బంతుల్లో 93 పరుగులు సాధించాడు. వన్డేల్లో పునరాగమనం తర్వాత విరాట్ నిలకడగా రాణిస్తున్న విషయం తెలిసిందే. గత అయిదు ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 50 ప్లస్ స్కోర్లు సాధించాడు. ఓవరాల్‌గా 469 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలున్నాయి. ప్రస్తుతం అతడు 785 రేటింగ్ పాయింట్లతో మొదటి స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ మొదటి సారిగా అక్టోబర్ 2013లో నం.1 ర్యాంకుకు చేరుకుని, రికార్డ్ స్థాయిలో 825 రోజుల పాటు కొనసాగిన విషయం తెలిసిందే. టీమ్ఇండియాతో జరిగిన మొదటి మ్యాచ్‌లో 84 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ 784 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. రోహిత్ శర్మ మొదటి స్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయాడు. అతడి ఖాతాలో 775 రేటింగ్ పాయింట్లున్నాయి.

# డెన్మార్క్‌లో విద్యుత్ కోతతో నేనూ సమస్యలు ఎదుర్కొన్నా: కిదాంబి శ్రీకాంత్



దిల్లీలో తీవ్రమైన వాయు కాలుష్యం వల్ల ప్రస్తుతం జరుగుతోన్న 'ఇండియా ఓపెన్'టోర్నీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రపంచ నంబర్ 3, డెన్మార్క్ ప్లేయర్ ఆండర్స్ ఆంటన్సెన్ ప్రకటించిన విషయం తెలిసిందే. డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మియా బ్లిచ్‌ఫెల్డ్ట సైతం పరిశుభ్రత లేదనే కారణంతో మ్యాచ్ నుంచి వైదొలగింది. దీనిపై ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ స్పందించారు. అంతర్జాతీయ క్రీడల సమయంలో ప్రతి దేశం క్రీడాకారులకు మంచి సౌకర్యాలు కల్పించాలనే అనుకుంటుందని..కానీ కొన్ని సమయాల్లో చిన్న చిన్న సమస్యలు, లోపాలు తలెత్తుతాయని అన్నారు. ఇటువంటివి ఎవరూ కావాలని చేయరని అన్నారు. 201617లో తాను డెన్మార్క్‌లో మ్యాచ్‌లో పాల్గొన్న సమయంలో అక్కడి విద్యుత్ కోతల వల్ల ఫ్లడ్‌లైట్ వైఫల్యం తలెత్తిందని గుర్తు చేసుకున్నారు. మ్యాచ్ మధ్యలో ఫ్లడ్‌లైట్లు ఆరిపోవడంతో గంట సేపు వేచి ఉండాల్సి వచ్చిందన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో భాగంగా ఆటగాళ్లు వివిధ దేశాలకు వెళ్లాల్సి వస్తుందని..ఆ సమయంలో అక్కడి సవాళ్లను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దిల్లీలో వాయు కాలుష్యం.. ఇండియా ఓపెన్ నుంచి వైదొలిగిన డెన్మార్క్ ప్లేయర్
ప్రస్తుతం జరుగుతోన్న 'ఇండియా ఓపెన్'టోర్నీ వేదిక అపరిశుభ్రంగా ఉందని డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మియా బ్లిచ్‌ఫెల్డ్ట విమర్శించారు. అయితే ఈ వాదనలను భారత బ్యాడ్మింటన్ సంఘం (BAI) ఖండించింది. బ్లిచ్‌ఫెల్డ్ట వ్యాఖ్యలు పాత కేడీ జాదవ్ స్టేడియంలోని వార్మప్ ప్రాంతాన్ని సూచిస్తున్నాయని బీఏఐ ప్రధాన కార్యదర్శి సంజయ్ మిశ్రా అన్నారు. ప్రస్తుతం పోటీలు జరుగుతోన్న ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలోని బ్యాడ్మింటన్ వేదికను శుభ్రంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వచ్చే దశాబ్దం కూడా భారత్‌దే

**ట్రోల్స్ తాత్కాలికం.. పరుగులు.. వికెట్లే శాశ్వతం**
**యువ ఆటగాళ్లు ఐపీఎల్ కంటే ముందు రెండేళ్లు దేశవాళీకి ఆడాలి**
**అతి ప్రచారంతో ఆటగాళ్లపై మానసిక ఒత్తిడి**



భారత క్రికెట్లో సౌరభ్ గంగూలీది ఓ చిరస్మరణీయ ఇన్నింగ్స్. ఆటగాడిగా ఎంత బలమైన ముద్ర వేశాడో.. సారథిగా అంతకన్నా రెట్టింపు ప్రభావం చూపించాడు. పాలకుడిగానూ విలక్షణతను చాటుకున్నాడు. కానీ, విజయవంతమైన బ్యాటర్‌గా కన్నా, ఎన్నో విజయాలను అందించిన కెప్టెన్‌గా కన్నా.. భారత క్రికెట్ ఆలోచనా విధానాన్ని మార్చిన వ్యక్తిగానే గుర్తుండి పోవాలని కోరుకుంటున్నాడు గంగూలీ. టెస్టు క్రికెట్ మనుగడ, ఆటగాళ్లపై సోషల్ మీడియా ప్రభావం, దేశవాళీ క్రికెట్లో రావాల్సిన మార్పులు.. ఇలా ఎన్నో అంశాలపై తన ఆలోచనలను పంచుకున్నాడు దాదా. క్రికెట్లో వచ్చే దశాబ్దం కూడా భారత్‌దే అంటున్న గంగూలీ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎన్నో విషయాలు చెప్పాడు.. ప్రతి ప్రయాణంలో నిలకడ చాలా ముఖ్యం. కెరీర్ ఆరంభంలో వైఫల్యం... ఫిక్సింగ్ వివాదం సమయంలో సారథ్యం... కొవిడ్19 కాలంలో బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. బ్యాటర్‌గా ఆఫ్‌సైడ్ ఆటను మెరుగుపరుచుకున్నా. కెప్టెన్‌గా జట్టులో దూకుడు నింపా. విమర్శల గురించి నేను పెద్దగా పట్టించుకోను. ఆటపైనే నా దృష్టి ఉండేది. ఒత్తిడి ఉన్నప్పుడు కుటుంబంతో సమయం గడుపుతా. 18,000 పైచిలుకు పరుగులు.. విజయాల కంటే భారత క్రికెట్ ఆలోచనా విధానాన్ని, దృక్పథాన్ని, భారత ముఖచిత్రాన్ని మార్చిన వ్యక్తిగా ఎప్పటికీ గుర్తుండిపోవాలని ఉంది. 2000 సంవత్సరం కంటే ముందు భారత ఆటగాళ్లపై మరీ నెమ్మదస్థులనే ముద్ర ఉండేది. దాన్ని మార్చి దూకుడు తీసుకొచ్చా. భయంలేని పోరాటతత్వాన్ని నేర్పించా. లార్డ్స్‌లో చొక్కా విప్పి చేసిన సంబరాలు ఆ ఆత్మవిశ్వాసానికి ప్రతీక. హర్భజన్, జహీర్, సెహ్వాగ్, యువరాజ్, మహ్మద్ కైఫ్ వంటి ప్రతిభావంతులను ప్రోత్సహించా. బీసీసీఐ అధ్యక్షుడిగా మహిళా క్రికెట్ అభివృద్ధి, ఆటగాళ్ల సంక్షేమం కోసం చేసిన కృషి నాకు సంతృప్తినిచ్చాయి. ఆర్థికంగా, ఆటపరంగా ప్రపంచ క్రికెట్‌లో భారత్ ఎప్పుడూ అగ్రగామిగానే ఉంటుంది. మన దేశవాళీ వ్యవస్థ, ప్రతిభావంతులైన ఆటగాళ్ల లభ్యతతోనే సచిన్ తెందూల్కర్, రాహుల్ ద్రవిడ్ వంటి దిగ్గజాల నుంచి విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ వరకు.. ఇప్పుడు శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ లాంటి యువ కెరటాల దాకా మార్పు చాలా సాఫీగా సాగింది. ద్వైపాక్షిక సిరీస్‌లలో.. ముఖ్యంగా ఆస్ట్రేలియా(201819) వంటి విదేశీ గడ్డపై మన విజయాల పరంపర కొనసాగుతోంది. ఐపీఎల్ ద్వారా టీ20లో కొత్త ఆవిష్కరణలు వస్తున్నా.. టెస్టు క్రికెట్ మనుగడను కాపాడటం అందరి బాధ్యత. భారత్‌లో ప్రతిభకు కొదవలేదు. అది ఏ ఫార్మాట్‌లోనైనా కనిపిస్తుంది. క్రికెట్లో వచ్చే దశాబ్దం కూడా భారత్‌దే. ఆటగాళ్లపై సానుభూతి, విజన్ ఉండటం మొదటిది. క్రికెటర్ల అవసరాలను అర్థం చేసుకోవాలి. వారి సంక్షేమం, దేశవాళీ కాంట్రాక్టులు, ఫిట్‌నెస్ ప్రమాణాలు, మహిళా క్రికెట్ అభివృద్ధిపై దృష్టి సారించాలి. నిర్ణయాత్మక నాయకత్వం రెండోది. ఒత్తిడిలోనూ, వివాదాల మధ్యలో కూడా కఠిన నిర్ణయాలు తీసుకోగలగాలి. డేనైట్ టెస్టులు, కోచ్‌ల నియామకం వంటి విషయాల్లో వెనకడుగు వేయకూడదు. క్రీడా పరిజ్ఞానం, క్షేత్రస్థాయి నిబద్ధత ఉండటం మూడోది. ఆటపై పట్టు ఉండాలి. స్వల్పకాలిక ప్రయోజనాల కంటే ప్రతిభ గుర్తింపు, దేశవాళీ వ్యవస్థకు ప్రాధాన్యతనివ్వాలి. ఐపీఎల్‌తో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందనడంలో సందేహం లేదు. కానీ అది అన్ని ఫార్మాట్లకు ఊతమిచ్చేలా ఉండాలి. యువ ఆటగాళ్లు ఐపీఎల్‌లోకి రావడానికి ముందు తప్పనిసరిగా కనీసం రెండేళ్లు రంజీ క్రికెట్ ఆడాలనే నిబంధన తేవాలి. ఐపీఎల్ ఆదాయాన్ని దేశవాళీ క్రికెట్‌కు, మౌలిక సదుపాయాలకు మళ్లించాలి. టెస్టు మ్యాచ్‌లకు ఐపీఎల్ షెడ్యూల్‌తో ఇబ్బంది లేకుండా చూడాలి.
తొందరగా వచ్చే విజయంతో అహంకారం పెరిగి, అలసత్వం వచ్చే ప్రమాదముంది. భారీ ఒప్పందాలు, ప్రకటనలతో ఫిట్‌నెస్, ప్రాథమిక అంశాలను నిర్లక్ష్యం చేసే అవకాశం లేకపోలేదు. అతిగా ప్రచారం లభిస్తే మానసిక ఒత్తిడికి లోనవుతారు. నేను కూడా తొలి పర్యటన తర్వాత జట్టులో స్థానం కోల్పోయా. 1996లో తిరిగి జట్టులోకి రావడానికి ఎంతో కష్టపడ్డా.
మా కాలంలో పత్రికలు, టీవీ ఛానెళ్లు మాత్రమే ఉండేవి. నా అరంగేట్రం వైఫల్యం సమయంలో తీవ్ర విమర్శలు వచ్చాయి. టీవీ కట్టేస్తే, పత్రిక చదవడం మానేస్తే ఆ ఒత్తిడి తెలిసేది కాదు. కానీ నేటి ఆటగాళ్లపై 24 గంటల నిఘా ఉంది. సోషల్ మీడియాలో నోటిఫికేషన్లు, వైరల్ వీడియోలు ప్రతి వైఫల్యాన్ని ఎత్తి చూపుతాయి. ఇది ఆటగాళ్లనే కాకుండా వారి కుటుంబ సభ్యులనూ లక్ష్యం చేసుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా హైప్ కారణంగా ఆటగాళ్లలో అసహనమూ పెరుగుతోంది. ఐపీఎల్ వైరల్ వీడియోలతో అనవసర పోలికలు వస్తున్నాయి. భారత జట్టుకు ఆడాలన్న లక్ష్యం ఉండాల్సిందే. కానీ దేశవాళీ క్రికెట్లో కష్టపడి మెరుగవ్వాలన్న సహనం కూడా అవసరం.
సోషల్ మీడియాలోని గోలను పట్టించుకోవద్దు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఆటపైనే దృష్టి సారించాలి. భారతీయులు మానసిక దృఢత్వం కలిగిన వాళ్లని నిరూపించుకోవాలి. కనీసం రెండేళ్లు దేశవాళీ క్రికెట్లో కష్టపడాలి. కుటుంబం, మార్గనిర్దేశకుల సలహాలు తీసుకోవాలి. ట్రోల్స్ తాత్కాలికం.. సాధించే పరుగులు, తీసే వికెట్లే శాశ్వతం.
ఫిట్‌నెస్‌ను తప్పనిసరి చేయాలి. ఆధునిక విశ్లేషణల ద్వారా సాంకేతికతను మెరుగుపరచాలి.

# ఘనత సాధించిన తొలి భారత బ్యాటర్‌గా హర్మన్ ప్రీత్ కౌర్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మరో ఘనతను సొంతం చేసుకుంది. డబ్ల్యూపీఎల్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న తొలి భారత బ్యాటర్‌గా, ఓవరాల్‌గా రెండో క్రికెటర్‌గా నిలిచింది. మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ ఈ ఫీట్‌ను సాధించింది. ఆమె కేవలం 43 బంతుల్లోనే 71 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఇందులో 7 ఫోర్లు, 2 సిక్స్‌లున్నాయి.
రాజేశ్వరి గైక్వాడ్ బౌలింగ్‌లో (18వ ఓవర్) బౌండరీ బాది హర్మన్ 1,000 పరుగుల మైలురాయిని చేరుకుంది. ప్రస్తుతం ఆమె ఖాతాలో 1,018 రన్స్‌ఉన్నాయి. ఆమెకంటే ముందు ఇంగ్లాండ్‌కు చెందిన నటాలీ రూత్ స్కివర్ బ్రంట్ (1,101 పరుగులు) ఈ ఘనతను సొంతం చేసుకుంది. 1,000 పరుగులకు మరో నాలుగు పరుగుల దూరంలో ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్‌లానింగ్ ఉంది. ఎలీసా పెర్రీ (972), షెఫాలీ వర్మ (887) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ రోజు (బుధవారం) యూపీ వారియర్స్, దిల్లీ క్యాపిటల్స్‌కు మధ్య జరగనున్న మ్యాచ్‌లో మెగ్‌లానింగ్ ఈ క్లబ్‌లో చేరే అవకాశముంది.
గుజరాత్ టైటాన్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. తొలుత టాస్ గెలిచిన ముంబయి ఇండియన్స్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో గుజరాత్ టైటాన్స్ మొదట బ్యాటింగ్‌కు దిగింది. ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి 192 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన ముంబయి ఇండియన్స్ జట్టు 19.2 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి 193 పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది.



# ఆయుష్ బడోని ఎంపిక సరికాదు: కృష్ణమాచారి శ్రీకాంత్





వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి వన్డేలో వాషింగ్టన్ సుందర్ గాయపడిన విషయం తెలిసిందే. అతడి స్థానంలో జట్టులోకి యువ క్రికెటర్ ఆయుష్ బడోనిని ఎంపిక చేశారు. అయితే అతడి ఎంపికపై పలు విమర్శలు వస్తున్నాయి. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ సైతం ఈ ఎంపికను ప్రశ్నించాడు. అది సరైన నిర్ణయం కాదన్నాడు. ఇటీవల కాలంలో అతడి దేశవాళీ ప్రదర్శన సరిగాలేదన్నాడు. అలాంటప్పుడు టీమ్ఇండియాకు ఎలా ఎంపిక చేస్తారన్నాడు.
'ఒకరి విషయంలో మాత్రం పరుగులు చేస్తేనో జట్టులో చోటు అంటున్నారు. ఇంకొకరి విషయంలోనేమో రన్స్ చేయకున్నా జట్టుకు ఎంపిక చేస్తున్నారు. ఐపీఎల్‌లో (IPL) బడోని ఆడిన అద్భుత ఇన్నింగ్స్ ఏదైనా ఉంటే.. నాకు ఎవరైనా గుర్తు చేస్తారా? ఐపీఎల్ ప్రదర్శనను వన్డేలకు ప్రామాణికంగా తీసుకోకూడదు. అతడు కేవలం మూడు వికెట్లు తీసుకున్నంత మాత్రాన మీరు అతడిని ఆల్‌రౌండర్ అంటున్నారు. అతను ఐపీఎల్ ఎన్నిసార్లు బౌలింగ్ చేశాడు. అతడు బౌలింగ్ చేయడం ఎవరైనా చూశారా?' అని శ్రీకాంత్ సెలక్టర్లను ప్రశ్నించాడు. అలాగే రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేయకపోవడంపై కూడా శ్రీకాంత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'గత వన్డే సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ సెంచరీ చేశాడు. అతడేం తప్పు చేశాడని ఇప్పుడు ఎంపిక చేయలేదు. ఒక వేళ ఆల్‌రౌండర్ అవసరం అయితే అక్షర్ పటేల్‌ను ఎందుకు తీసుకోలేదు' అని పలు ప్రశ్నలు సంధించాడు.

**అతడు కనీసం వెయ్యి పరుగులు కూడా చేయలేదు: ఆకాశ్ చోప్రా**

ఆయుష్ ఎంపికపై టీమ్ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'లిస్ట్ ఏ క్రికెట్‌లో ఆయుష్ కనీసం వెయ్యి పరుగులు కూడా సాధించలేదు. అతడి ఖాతాలో ఎక్కువ వికెట్లు కూడా లేవు. వాషింగ్టన్ సుందర్ బౌలింగ్, బ్యాటింగ్ చేయగలడు. బడోని కూడా బౌలింగ్, బ్యాటింగ్ చేయగలడన్న ఒకే ఒక్క కారణంతో అతడిని జట్టులోకి తీసుకొని ఉంటారు' అని ఆకాశ్ చోప్రా అన్నాడు.

**'సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య సమన్వయం లేదా?'**

నితీశ్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకొని బ్యాటింగ్ చేసే అవకాశం ఎందుకు ఇవ్వడం లేదని ఆకాశ్ చోప్రా ప్రశ్నిస్తున్నాడు. 'సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్‌కు మధ్య సమన్వయం లేదా? నితీశ్ కుమార్ రెడ్డి విషయంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. అతడు జట్టులో ఉంటాడు. కానీ బ్యాటింగ్ చేసే అవకాశం ఎక్కువగా రాదు. అలాగే కేవలం కొన్ని ఓవర్లు మాత్రమే అతడితో బౌలింగ్ చేయిస్తారు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో కూడా నితీశ్ కుమార్ రెడ్డికి బౌలింగ్ చేసే అవకాశం పెద్దగా ఇవ్వలేదు' అని వెల్లడించాడు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# హాస్యం చుట్టూ తిరిగిన కథ
# అనగనగా ఒకరాజు



సంక్రాంతికి నవ్వులు పండిరచిన నవీన్ పోలిశెట్టి నేటి యువ కథానాయకుల్లో వినోదానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఈ సంక్రాంతికి అలాంటి వినోదాన్ని పంచడానికి 'అనగనగా ఒకరాజుఅంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గౌరవపురం జమిందార్ గోపరాజు మనవడే రాజు (నవీన్ పొలిశెట్టి). వారసత్వంగా జమిందార్ మనవడు అనే పేరు తప్ప, తాత సంపాదించిన ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి చౌదరి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి చారులత మనసుని ఎలా గెలిచాడు?ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగు పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఒక పల్లెటూరి కథ ఇది. కథ, కథనం, పాత్రలు... ఇలా ప్రతిదీ ఇదివరకటి సినిమాల్లో చూసిన అనుభూతినే కలిగిస్తాయి. అయినా సరే, రాజు పాత్ర చేసే హంగామా నవ్విస్తుంది. కథానాయకుడు నవీన్ పొలిశెట్టి తన మార్క్ టైమింగ్‌ని ప్రదర్శిస్తూ, వన్ మేన్ షోలా సినిమాని ముందుకు నడిపించాడు. సంభాషణలు ఈ సినిమాకి ప్రధానబలం. తన దగ్గరికి సాయం కోసం వచ్చే జనాల కష్టాల్ని వింటూ రాజు పడే అగచాట్లతో సినిమా ముందుకు సాగుతుంది. ఆ సన్నివేశాలన్నీ సాదా సీదాగా అనిపిస్తాయి. పెళ్లిలో శపథం, డబ్బున్న అమ్మాయిల కోసం రాజు చేసే ప్రయత్నాలు, ఆపరేషన్ చారులత ఎపిసోడ్స్ మొదలయ్యాకే అసలు సినిమా మొదలవుతుంది. భీమవరం బాల్మ, రాజుగారి పెళ్లిరో పాటలు సినిమాకి మరింత ఊపుని తీసుకొస్తాయి. ఆ రెండు పాటల చిత్రీకరణ కూడా ఆకట్టుకుంటుంది. చారులత మనసుని గెలిచేందుకు రాజు తన గ్యాంగ్‌తో కలిసి చేసే విన్యాసాలు బాగా నవ్విస్తాయి. విరామ సన్నివేశాలకు ముందు కథలో మలుపు ఆకట్టుకుంటుంది. ద్వితీయార్థంలో కథ పూర్తిగా ఓ కొత్త మలుపుని తీసుకుంటూ, గ్రామ రాజకీయాల నేపథ్యాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రథమార్ధంలో రాజు డబ్బు కోసం పెద్దింటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించినట్టే, ద్వితీయార్థం కథలోనూ రాజు ఓ ఎత్తుగడ వేస్తాడు. అదే ఈ సినిమాకి కీలకం. ఎన్నికల ప్రచారం, ఊరి జనాన్ని నమ్మించేందుకు కథానాయకుడు పడే అగచాట్ల నేపథ్యం బాగా నవ్విస్తుంది. హీరో స్నేహితులు ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీ, అది చూసి ఊరి జనాల ప్రతిస్పందన ఇలా సందర్భోచితంగా మంచి హాస్యం పండుతుంది. సోషల్ మీడియా క్యాంపెయిన్, ఎన్నికల హంగామా సాధారణంగానే అనిపించినా, పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. భార్యాభర్తల మధ్య సంభాషణలు ఒకింత సెంటిమెంట్‌ని పండిస్తాయి. కథ, కథనాల విషయంలో అంచనాలేమీ పెట్టుకోకుండా, సరదాగా కాలక్షేపాన్ని ఆశించి వెళ్లిన ప్రేక్షకులకు తప్పకుండా సంతృప్తినిస్తుందీ చిత్రం. నవీన్ పొలిశెట్టి వన్ మేన్ షోలా ఉంటుంది ఈ సినిమా. ప్రతీ సన్నివేశంలోనూ తెరపై కనిపిస్తూ, నాన్ స్టాప్‌గా సంభాషణలు చెబుతూ అల్లరి చేస్తుంటాడు. చారులత పాత్రలో మీనాక్షి చౌదరి ఆకట్టుకుంటుంది. ఆమెకి ఇందులో ప్రాధాన్యమున్న పాత్రే దక్కింది. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఎక్కువ సన్నివేశాల్లో కనిపించింది. హీరో గ్యాంగ్‌లో కనిపించే చమ్మక్ చంద్ర, మహేశ్, బుల్లిరాజుగా సుపరిచితమైన మాస్టర్ రేవంత్ అక్కడక్కడా నవ్వించారు. రావు రమేశ్ పాత్ర ఆకట్టుకుంటుంది. ప్రథమార్ధంలో ఓ కొత్త చిట్టి కనిపించి ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేసింది. మిక్కీ జె. మేయర్ పాటలు, నేపథ్య సంగీతంతో సినిమాపై గట్టి ప్రభావమే చూపించారు. కథ, కథనాల కంటే సంభాషణల రచనే ఈ సినిమాకి ప్రధానబలం. బలమైన కథ లేదనే విషయం బయట పడకుండా, హాస్యం పండిరచేందుకు రచయితలు ప్రయత్నించారు.



# మన శంకరవరప్రసాద్ కలెక్షన్ల దూకుడు

**రెండ్రోజులకే వందకోట్ల క్లబ్‌లో చేరిక కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న దర్శకుడు**

ఈ పండగకు అగ్ర హీరో చిరంజీవి శంకరవర ప్రసాద్‌గా సందడి చేస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తోంది. మొదటిరోజు రూ.84 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా రెండో రోజూ కూడా బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగించింది. తాజాగా దీని రెండు రోజుల కలెక్షన్లను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 48 గంటల్లో రూ.120 కోట్లు వసూలు చేసినట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమా వంద కోట్లు దాటడంపై అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తంచేశారు. వరుసగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన తన ఆరో చిత్రమిదని పేర్కొన్నారు. అసలు సంక్రాంతి ఇప్పటినుంచి మొదలవుతుందని అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి ఆనందించాలని కోరారు. తనకు ఇంతకుమించిన సంక్రాంతి గిఫ్ట్ మరొకటి ఉండదన్నారు. ఇక ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మై షోలో గంటకు 24 వేల టికెట్స్ అమ్ముడవుతున్నాయని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ పండగకు బ్లాక్‌బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రమిదని ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' విజయం సాధించడంతో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించింది. 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు అనిల్‌రావిపూడి తెలిపారు. ఛాలెంజ్‌గా తీసుకుని సినిమాను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక తన అంచనా ప్రకారం ఈ చిత్రానికి రూ.400 నుంచి 500 కోట్లు వస్తాయని నిర్మాత సాహు గారపాటి తెలిపారు. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకుంది. దీంతో చిత్రబృందం తాజాగా సెలబ్రేషన్స్ చేసుకుంది. దర్శకనిర్మాతలతో పాటు చిరంజీవి, వెంకటేశ్, రామ్ చరణ్ ఆ సెలబ్రేషన్స్‌లో పాల్గొని కేక్ కట్ సందడి చేశారు.



# పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌తో పవన్ భేటీ




**సంక్రాంతి పండుగ వేళ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. భోగి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సరికొత్త ఆరంభాలకు నాంది పలుకుతూ పవన్ కళ్యాణ్ తన భవిష్యత్తు చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్‌తో పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో వీరి మధ్య జరిగిన ప్రాథమిక చర్చలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాబోయే భారీ ప్రాజెక్టుల గురించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' భాగస్వామ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజకీయ బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన కోసం ఎదురుచూస్తున్న నిర్మాతలు, అభిమానుల కోసం తన సినీ కమిట్‌మెంట్లను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. ఈ భేటీతో పవన్ కళ్యాణ్ నెక్స్ట్ లైన్`అప్‌పై స్పష్టత రావడంతో మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.**

# అసలైన పండగలా మా సినిమా
## అనగనగా ఒకరాజుపై నవీన్ పోలిశెట్టి



'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ,సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు. 'ఇదో గోదావరి నేపథ్యంతో కూడిన అందమైన కథ. నవీన్ శైలిలో సరదాగా ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో, చివర్లో అంత ఎమోషన్‌కి గురిచేస్తుంది. ఈ గ్రామీణ చిత్రంలో చిన్న పొలిటికల్ సెటైర్ కూడా ఉంటుంది. అన్ని అంశాలతో కూడిన అసలైన పండుగ సినిమా ఇది.' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. ఇంకా బాలనటుడు రేవంత్ కూడా మాట్లాడారు.




# తుంబాడ్ దర్శకుడి మరో మూవీ మయసభ

తుంబాడ్' వంటి కల్ట్ క్లాసిక్‌ను అందించిన దర్శకుడు రాహి అనిల్ బార్వే నుంచి మరో సంచలనం రాబోతోంది. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'మయసభ'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రయూనిట్. 'తుంబాడ్' తరహాలోనే ఈ సినిమాలో కూడా ఒక విభిన్నమైన ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తున్న జావేద్ జాఫ్రీ గతంలో ఎన్నడూ చూడని విధంగా ఒక కొత్త అవతారంలో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. వీణా జమ్కర్, దీపక్ దామ్లే, మొహమ్మద్ సమద్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ చిత్రం జనవరి 30న

# నేనెందుకు క్షమాపణలు చెప్పాలి: మైలకా అరోరా



**ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.**

**'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరికొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు' అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.**

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**